
సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

సంపుటి : 01 సంచిక : 01 ఎడిటర్ పాలగోని రాజేష్ 20 సోమవారం జనవరి 2025 పేజీలు 8 వెల 4



# మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తాం : అమిత్ షా

ఏపీలో అమిత్ షా పర్యటన

ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు

ఎన్ఐడీఎం ప్రాంగణానికి ప్రారంభోత్సవం

ఏపీలో కూటమికి చరిత్రాత్మక విజయం అందించారని వెల్లడి

కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు.ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని అన్నారు

# రాహుల్ గాంధీ రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు

## -: కిషన్ రెడ్డి వ్యంగ్యం

ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ రాష్ట్రానికి రావాలన్న కిషన్ రెడ్డి

ఎన్నికల హామీలపై రేవంత్ మోసం చేస్తున్నారని విమర్శ

కాంగ్రెస్ నేతలు గాంధీ కుటుంబ భజన చేస్తుంటారని వ్యాఖ్యలు


రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా

తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాకే రాహుల్ గాంధీ రాష్ట్రానికి రావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు 100 రోజులు ఎప్పుడో పూర్తయ్యాయని, వీటి అమలుపై రాహుల్ గాంధీ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. "జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదు... నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం, వృద్ధులు, రైతులు, దళితులకు ఇచ్చిన హామీలపై ఏంచేశారు?



### ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు -: పవన్ కల్యాణ్

కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ముఖ్యంగా, విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు మర్చిపోలేమని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించిందని, మూగ జీవుల ప్రాణాలను కూడా రక్షించిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాజెక్టులకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు

# ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్

ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్ అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి సీఎం చంద్రబాబు కూడా పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ సౌత్ క్యాంపస్ భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్డీఆర్ఎఫ్ సేవలను కొనియాడారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, అడవుల దహనం, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ రక్షణ చర్యలతో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుందని అన్నారు. "దేశంలో లక్షల మంది ప్రాణాలను ఎన్డీఆర్ ఎఫ్ బలగాలు కాపాడుతున్నాయి. మన దేశంలో వచ్చిన విపత్తులతో పాటు 2011లో జపాన్, 2015లో నేపాల్, 2023లో టర్కీలో విపత్తులు వచ్చిన సమయంలో మన ఎన్డీఆర్ఎఫ్ నే సేవలందించింది. 2014లో ఉత్తరాంధ్రలో వచ్చిన హుద్‌హుద్, ఇటీవల బుడమేరు వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ చేసిన సాహసోపేతమైన సేవలను ప్రత్యక్షంగా చూశాను.ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణం ఏపీలో ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. 2014లో ఆనాటి రక్షణశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ చేతుల మీదుగా ఈ ప్రాంగణానికి శంకుస్థాన చేశారు. ఎన్ఐడీఎంకు 2018లో వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కు 50



ఎకరాలు, ఎన్ఐడీఎం ప్రాంగణం నిర్మాణానికి 10 ఎకరాల భూమి ఇచ్చాం. రెండూ పూర్తయి నేడు హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది" అని అన్నారు

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం...

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో గంగానది తీరం వెంట ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో ఈ ఘటన జరిగింది. గుడారాల్లో వంట కోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్లు పేలడంతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగినట్టు గుర్తించారు. సమీపంలోని గుడారాలకు ఈ మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే గుడారాల వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.

**పరుగులు తీసిన భక్తులు**

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాలోని టెంట్ సిటీ 19వ సెక్టార్ లో ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం, ఒక్కసారిగా మంటలు, నల్లటి పొగ కమ్ముకోవడంతో భక్తులు భయంతో పరుగులు పెట్టారు. సుమారు 15 నుంచి 18 గుడారాలు పూర్తిగా దగ్ధమైనట్టు భావిస్తున్నారు.

భక్తులను తరలించిన పోలీసులు

పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఆ చుట్టుపక్కల గుడారాల నుంచి భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తొలుత గీతాప్రెస్ కు చెందిన టెంట్లలో మంటలు చెలరేగాయని... ప్రాణనష్టం జరిగినట్లు సమాచారమేదీ లేదని మహా కుంభమేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. అగ్ని ప్రమాదానికి పూర్తి కారణాలు, నష్టం వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.



# రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

రాజకీయం కోసమే పసుపు బోర్డును ప్రకటించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఇందూరులో పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామని, కానీ ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ... పసుపు బోర్డు ఏర్పాటుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనిని రాజకీయ కోణంలోనే ప్రకటన చేశారన్నారు. నిజంగా రైతుల కోసమే ఈ నిర్ణయమైతే పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించాలన్నారు.ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. పసుపు బోర్డు కోసం బీఆర్ఎస్ పార్టీయే పోరాటం చేసిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే పసుపు బోర్డు కోసం కృషి చేశానన్నారు. నిజామాబాద్‌కు విమానాశ్రయం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీ అర్వింద్‌పై ఉందన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.



మంచాల, జనవరి 19(సాయి సూర్య న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేస్తాం అనిఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన ప్రతి పెద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట నేర వేర్చటానికి సిద్ధంగా ఉన్నాడని అన్నారు. కావాలని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బాదనాం చేయటానికి ఏ ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు

కావు.గతంలో ఉన్న రేషన్ కార్డులే వివిధ కారణాలతో తొలగిస్తారు.ముఖ్యంగానాలుగుచక్రాలవాహనాలు ఉన్న వారి కుటుంబాల రేషన్ కార్డులు తొలగిస్తారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అలాంటి ప్రచారాలు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దు అన్నారు.గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయించారు. ఈనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలన కొన సాగిస్తూ ముందుకు సాగుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాట ఇచ్చింది అంటే మాటతప్పదు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు మంజూరు అవుతాయి. ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు అవుతాయని మాదగోని జంగయ్య గౌడ్ అన్నారు.

# రైతుని రాజు చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రదాన లక్ష్యం

## - అనంత చంద్రశేఖర్ గౌడ్



చండూర్ జనవరి 19 (సాయి సూర్య న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనవరి 26 వ తేదీ నుంచి రైతు భరోసా పథకం ప్రారంభం అవుతుందని కాంగ్రెస్ పార్టీ చండూర్ మున్సిపాలిటీ అద్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగుకు పనికి రాని భూములకు వెంచర్లకు, గుట్టలకు, రోడ్డుల్లకు రైతు బంధు నిధులను ఇచ్చి దుర్వినియోగం చేశారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు పనికి రాని భూములపై సర్వే చేసి తొలగిస్తుందని అన్నారు. సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని అన్నారు. ఈనెల 26 నుండి రైతు అకౌంట్లో డబ్బులు ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన అన్నారు.



# ఆర్టీవో కార్యాలయంలో 178 వాహనాల వేలం



**మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు**







తుర్కయంజాల్,సాయి సూర్య : ఇబ్రహీంపట్నం ఆర్టీవో కార్యాలయంలో సీజ్ చేసిన 178 వాహనాలకు ఆదివారం వేలం నిర్వహించారు. ఆర్టీవో సుభాష్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మన్నెగూడ లోని ఆర్టీవో కార్యాలయం ఆవరణలో వేలం నిర్వహించారు. 178 వాహనాలకు వేలం నిర్వహించగా రూ. 55,065,00 లక్షల ఆదాయం వచ్చిందని ఆర్టీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్ రావు, ఎం వి ఐ లు సుశీల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మున్ని, ఏ ఎం వి ఐ అనూష, కానిస్టేబుళ్లు ధనుంజయ, జగన్, లక్ష్మణ్, హెూంగార్డులు బాలకృష్ణ,,శ్రీనివాస్ రేణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చండూర్ జనవరి 19 (సాయి సూర్య న్యూస్): మునుగోడు నియోజకవర్గం లోని ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీలలో ప్రతి నెల కి ఒకటి చొప్పున ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉంటాయి. వృద్ధులకు అవగాహన లేక సమయానికి చికిత్స అందకపోవడం వల్ల కంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కంటి సమస్యల వల్ల సొంత పని చేసుకోలేక కృంగిపోతున్నారు. అటువంటి వారికి కనుచూపు మెరుగయ్యేంతవరకు లక్ష్యం గా నియోజకవర్గ వ్యాప్తంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందించి కనుచూపు మెరుగయ్యేలా లక్ష్యంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, దీనికి ఫౌండేషన్ సౌజన్యంతో ఆదివారం రోజు మునుగోడు పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు

# గార్లపాటి రామకృష్ణ మృతి బాధాకరం



చింతపల్లి, జనవరి 19 (సాయి సూర్య న్యూస్) రామకృష్ణ కుటుంభ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన తెలంగాణ రాష్ట్ర పునరుద్దరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్గొండ మేనేజర్ మద్రు పాండురంగారావు.

చింతపల్లి మండలం,నెల్వ లపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి రామకృష్ణ ఇటీవల రోడ్డు ఆక్సిడెంట్ లో మృతి చెందారు. మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిడి భార్య కు 1000 రూపాయలు,25 కిలోల బియ్యం లను ఆర్థిక సహాయం అందజేసిన మద్రు పాండురంగారావు. తీదేడు గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా ఈవిదంగా ఆర్థిక సహాయం చేస్తున్న పాండురంగారావు. ఆదివారం నెల్వ లపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలాగోని వినోద్ గౌడ్. గార్లపాటి రామకృష్ణ చనిపోయిన విషయం తెలుకొని పాండురంగారావుకు చెప్పగా ఆ కుటుంబంనికి మద్రు పాండురంగారావు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేల్వలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలగోని వినోద్ గౌడ్ ,పల్లె జగత్ రెడ్డి,పబ్బతిరెడ్డి అంజి రెడ్డి,గూడూరు సత్తి రెడ్డి,గార్లపాటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ లో గెలుపొందిన వారికి అవార్డు బహుకరించిన - తోకల చంద్రకళ వెంకన్న





చండూర్ జనవరి 19 (సాయి సూర్య న్యూస్): సంక్రాంతి సందర్భంగా చండూర్ మున్సిపాలిటీ 10 వార్డుల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ లో ఆదివారం రోజు ఫైనల్ 8వ వార్డ్ గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని ట్రోఫీ ని గెలిచిన టీమ్ కి అందజేసి గెలుపొందిన టీం కి తన వంతు గా 10,000 /- రూపాయలు ప్రకటించి ఇలాంటి విజయాలు సాధిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి లో రానించాలని చండూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న యువతను కోరారు. వారితో గండూరి జనార్దన్, భూతరాజు దశరథ, గండూరి నగేష్, కారింగు యాదయ్య, నక్కపోతు సురేష్,

# ముజంపల్లి సోమ బ్రహ్మాచారికి అవార్డు ప్రధానోత్సవం



చింతపల్లి, జనవరి 18 (సాయి సూర్య న్యూస్) తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాత్ర సంఘం 18వ తేదీ శనివారం రాష్ట్ర కమిటీ పూర్తి కార్యవర్గ సమావేశం జరిగిన సందర్భంలో అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ,ప్రధాన కార్యదర్శి చెల్లేటి కృష్ణమాచారి, కార్యవర్గ సభ్యులు ముఖ్యఅతిథి తెలంగాణ తొలి శాసనసభాధిపతి మాజీ స్పీకర్ సిరికొండ. మధుసూదనా చారి చేతుల మీదుగా ముంజంపల్లి సోమ బ్రహ్మాచారికి అమరశిల్పి జక్కనాచార్య త్వష్టబ్రహ్మ అవార్డు ప్రధానోత్సవం జరిగినది. ఈకార్యక్రమంలో అయోధ్య రాముల వారి పాదాలు తయారు చేసినటువంటి పిట్టంపల్లి రామలింగాచారి ,ముంజంపల్లి మోహనా చారి ముంజంపల్లి మణి, ముంజంపల్లి శివ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-ఎమ్మెల్యే రంగారెడ్డి -లబ్దిదారునికి 2.50 లక్షలు ఎల్ ఓ సీ చెక్కు అందజేత**



యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 19):. నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలో నకర్త మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య కు 2.50 లక్షలు ప్రవేట్ ఆసుపత్రి చికిత్స కోసం అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం సహకారంతో హైదరాబాద్ తిరుమల హిల్స్ లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎల్ఓసి చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ గ్రామంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ప్రజల్లో కి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బేత జంగయ్య, మండల యువజన అధ్యక్షులు పాశం జయప్రకాష్, మాజీ వార్డు సభ్యులు సంఘం మల్లేష్, యూత్ అధ్యక్షులు ముంత గణేష్, ఎరుకలి చింటూ గౌడు, బండ రాజు, మక్కపల్లి మహేష్, అర్జున్, రాకేష్, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి,ఈత వనాల నరికివేత దారుణం

### చెట్లను నరికివేసినవారిపై చర్యలు తీసుకోవాలి- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నేతల డిమాండ్





నాంపల్లి, జనవరి 19 (సాయి సూర్య): నాంపల్లి మండలం నేరెళ్లపల్ఇలో తాటి, ఈత చెట్లను నరికివేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ డిమాండ్ చేశారు. నేరెళ్లపల్లిలో గీత కార్మికులకు చెందిన సుమారు 50 తాటి, ఈత చెట్లను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం నరికివేశారు. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం నేతలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధనుంజయగౌడ్ మాట్లాడుతూ కల్లు తీస్తున్న ఈత చెట్లను నరికివేయడం దారుణమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్ల నరికివేత వల్ల గీత కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, బాధితులకు పరిహారం చెల్లించాలని అన్నారు. నిందితులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. అలాగే కల్లుగీత కార్మిక సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించి, వాటిలో తాటి, ఈత, కర్జూర, గిరక చెట్లను పెంపుకోసం ప్రభుత్వం సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల వెంకటయ్య, చిన్న వెంకటయ్య, రామస్వామి, ప్రవీణ్, అఖిల్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు



**శ్రీ పంచముఖ ఆంజనేయ**

**స్వామి వారికి 10,116 / రూపాయలు విరాళం**

గుడ్లూరు, : మండలంలోని చెమిడిదపాడు బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం గుడ్లూరు కు చెందిన అర్ ఎం పి వైద్యుడు తంగెళ్ల వెంకట విజయ రామరాజు, దర్మపత్ని అనంద గంగా భవాని కుటుంబ సభ్యులు 10,116 రూపాయలు విరాళం ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కు అందించారు. శనివారం ఉదయం ఆలయ నిర్మాణ ప్రాంగణం కు కుటుంబ సభ్యులు తో కలిసి వచ్చి పూజ అనంతరం ఆ మొత్తం అందించారు. ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విజయ రామరాజుకు కుటుంబ సభ్యులకు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్లో ప్రత్యేకంగా అన్నదానం

కందుకూరు,

స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం పచ్చవ నవీన్ రైతు బజార్ సెక్రెటరీ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా టిడిపి నాయకులు ముచ్చు శ్రీను సౌజంతోమితాయిలు పంచిపెట్టారు. వీ. సుధాకర్ మితాయిలతో పాటు పులిహోరను అన్న క్యాంటీన్లో ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం భగవాన్ శ్రీ సత్యసాయి సంఘం వారు నాగసూరి శ్రీమన్నారాయణ సతీమణి పద్మావతమ్మ జ్ఞాపకార్థం అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు సూపర్వైజర్ గుండవరపు లక్ష్మి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ క్యాంటీన్ సిబ్బంది పాల్గొని ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేకమైన మితాయిలను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ,మున్సిపల్ కమిషనర్ అనూష పర్యవేక్షణలో ప్రతిరోజు ఐదు రూపాయలకే భోజనము అందిస్తున్నట్లు గుండవరపు లక్ష్మి తెలియజేశారు

# కానుక దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన వైసీపీ నాయకులు




కందుకూరు,

తెలుగు దినపత్రిక కానుకను కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల నేపథ్యము నుంచి అంచలంచెలుగా ఎదిగి సీనియర్ జర్నలిస్టుగా అనేకమైన విశ్లేషణాత్మక, పరిశోదాత్మక జర్నలిజాన్ని ప్రచురించి పత్రికా బ్యూరో ఇన్చార్జిగా ఎదిగిన ఉప్పుటూరి మాధవరావు ఆధ్వర్యంలో కానుక దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఇంటెలెక్చువల్ జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం మాట్లాడుతూ సమాజ హితమైన వార్తలను రాస్తూ కానుక దినపత్రిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాశం కొండయ్య, మాజీ కౌన్సిలర్ గేరా మనోహర్ , సచివాలయం కన్వీనర్ షేక్ రహీం, ప్రముఖ బుద్ధిష్ట ఉపాసక గాండ్ల హరి ప్రసాదు, జనసాక్షి ఎడిటర్ ఎరమాల నాగభూషణం, కానుక దినపత్రిక నెల్లూరు ప్రకాశం జిల్లాల బ్యూరో ఇన్చార్జి ఉప్పుటూరి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం లో ఎం పి డి ఓ, సర్పంచ్

ఉలవపాడు,


ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఎం పి డి ఓ, సర్పంచ్, కార్యదర్శి, మరియు పారిశుధ్య కార్మికులు,ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ మాట్లాడుతూ అందరూ తమ ఇల్లు ముందు చుట్టూ ప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ ఎన్. విజయ,సర్పంచ్ ఎం. నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# తెలుగు ప్రజల గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్.

ఆలమూరు, : తెలుగు జాతిని, ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేసిన తెలుగు ప్రజల గుండెచప్పుడు, యుగపురుషుడు, కారణ జన్ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావని ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు మండల పరిధి చొప్పెల్ల, జొన్నాడ, ఆలమూరు, గుమ్మిలేరు, మోదుకూరు, చింతలూరు, పెనికేరు గ్రామాల్లో అభిమానుల మధ్య స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తిరుగులేని సంక్షేమ పథకాలతో పేదరికం లేని సమాజ స్థాపన కోసం కృషి చేశారని వారన్నారు. మొట్ట మొదటిసారిగా స్థానిక సంస్థలలో మహిళలకు బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, అనేక మంది మహిళలకు బీసీలకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించి, దేశంలో ఎక్కడ లేని విధంగా తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ ప్రవేశపెట్టి సంచలనంగా మారారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాసరెడ్డి (బట్టిశ్రీను), గొడవర్తి బాబి, ఈదల శ్రీనివాసు, చుంద్రు శ్రీనివాసు, బోడపాటి మారుతి, అనసూరి ఆంజనేయులు, సుంకర కామరాజు, ఆకుల రామకృష్ణ, బల్ల హరి కృష్ణ, మద్ది పట్టాభి రామన్న, సకుమళ్ళ ఆధిపట్టాభిరామన్న, జాంపోలు వెంకటరావు, మెర్ల శ్రీను, ఆకుల రాజు





పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరు పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

### .. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### - పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిది

కందుకూరు,

కందుకూరు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజం అందిస్తున్న సేవా అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ



కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు..ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.. ప్రతినెల మూడవ శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించింది అన్నారు.. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.. జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం మొక్కను నాటారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగల మహాత్ముల అభినవ సభను జయప్రదం చేయండి

### నాంపల్లి మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు బుషిపాక నరేష్ మాదిగ



నాంపల్లి, సాయి సూర్య న్యూస్ జనవరి 19

మాదిగల మహాత్ములు అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్లో ఉన్నందున లక్ష డప్పులు వేల గొంతుకల సన్నహాక రథయాత్ర సభలు ఈనెల 1వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేటలో మొదలై తేదీ 20.1.2025 సోమవారం రోజున ఉదయం నాంపల్లి మండలం తుంగపాడు గ్రామానికి చేరుకుంటుంది. ఈ సన్నహక సభ నాంపల్లిలో ఉదయం 11 గంటలకు ఉంటుందని నాంపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు బుషిపాక నరేష్ మాదిగ అన్నారు. సన్నాహక సభకు ప్రజా యుద్ధనౌక ప్రజల యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జరుగుతుంది. కావున నాంపల్లి మండలంలో ఉన్న మాదిగ ఉద్యోగులు,మాదిగ విద్యార్థులు, మాదిగ, మాదిగ ఉప కులాలు,సబ్బండ వర్గాలు అందరూ పాల్గొని లక్ష డప్పుల వేల గొంతుకల సన్నహక సభను విజయవంతం చేయాలని కోరారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

### -చింతపట్లలో ఇంటింటికి ప్రచారం




యాచారం సూర్య న్యూస్ (జనవరి 19):. సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర మాసభలు జరుగుతాయన్నారు. గ్రామ ప్రజల నుండి విరాళాలు సేకరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా వెంటనే ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పరిపాలన సంవత్సరం దాటిన రాష్ట్ర ప్రజలకు న్యాయం న్యాయం జరగలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గ్రామాలలో అస్తవ్యస్తంగా పరిపాలన మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆలంపల్లి జంగయ్య, పి వెంకటయ్య, పద్మ, సిహెచ్ సత్యం, గిరి కాంత్, ఎం రమేష్, ప్రభాకర్, గణేష్, జంగయ్య, అచ్చన్న రమేష్, కే రమేష్, ప్రభాకర్, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తాం -: అమిత్ షా

.

ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ. 3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ. 11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని బుట్టదాఖలు చేసిందని, తాము అమరావతికి చేయూతనందిస్తామని తెలిపారు. హడ్కో ద్వారా అమరావతి నిర్మాణానికి రూ. 27 వేల కోట్ల సాయం అందిస్తున్నామని అమిత్ షా వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని అన్నారు. 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ. 2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు.

# రాహుల్ గాంధీ రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు

### -: కిషన్ రెడ్డి వ్యంగ్యం

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి మోసం చేస్తుంటే... ప్రజల దృష్టి మళ్లించేందుకు రాజ్యాంగం పేరిట ఆందోళనలు చేపడుతున్నారు. భారత రాజ్యంపై పోరాటం అంటూ రాహుల్ గాంధీ భారత రాజ్యాంగంపై పోరాటం చేస్తున్నారు. మన దేశంలో అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీనే. అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణమైన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీనే. కానీ, బీజేపీ సర్కారు అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్ నేతలకు ఎప్పుడూ గాంధీ కుటుంబ భజన తప్ప మరో నేతను గౌరవించే సంస్కృతి లేదు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 సీట్లు ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాను

**- రాష్ట్రాన్ని ప్రగతిపథంలో చంద్రబాబు నడిపిస్తున్నారు**
**- - రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదానం చేసిన కావలి శాసనసభ్యులు**

కావలి,
ఎన్టీఆర్ సేవలు ఎనలేనివని, వారి ఆశయ సాధనకు కావలి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గల ఎన్టీఆర్ విగ్రహానికి మరియు వైకుంఠపురం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రక్తదానం చేసి అందరినీ రక్తదానం చేసేలా ప్రేరేపించారు. ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి వంశాభిమానులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజున నేను రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు వచ్చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు అని అన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేసింది, తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన దేవుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు సహకారంతో, టీఆర్ స్ఫూర్తితో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు





# హోరా హోరీగా జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ పోటీలో మొగళ్ళూరు ఫ్రెండ్స్ క్లబ్ టీం విజయం.

**ఆరు బంతుల్లో పది పరుగులు -ఉత్కంఠ భరితంగా చివరి ఓవర్..**

వెలిగండ్ల,
సంక్రాంతి పండుగ సందర్భంగా మొగళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నందు జరిగినటువంటి మండల స్థాయి క్రికెట్ పోటీలు వారం రోజులపాటు ఎంతో ఆసక్తికరంగా జరిగినవి. అందులో భాగంగా శనివారం గుడిపాటి పల్లి ు మొగల్లూరు ఇరుజట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో గుడిపాటి పల్లి టీమ్ మొదటిగా బ్యాటింగ్ చేసి 10 ఓవర్లలో 85 పరుగులు చేయగా తర్వాత మొగళ్ళూరు ఫ్రెండ్స్ క్లబ్ టీం 86 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగి చివరి ఓవర్ 6 బంతులు పది పరుగులు విజయానికి కావలసిన పరిస్థితుల్లో నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠ భరితంగా జరిగినటువంటి మ్యాచ్లో ఫ్రెండ్స్ క్లబ్ మొగళ్ళూరు టీం కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి విజయకేతనం ఎగరవేయడం జరిగినది. ఈ టోర్నమెంట్ సందర్భంగా ప్రైజులు సమర్పించినటువంటి దాతలు మొదటి ప్రైజ్. కర్నాటి వెంకటేశ్వర రెడ్డి 20000 రూపాయలు, ఫ్రెండ్స్ క్లబ్ క్రికెట్ టీం కి అందజేయడం జరిగినది. సెకండ్ ప్రైజ్ విన్నర్స్ గుడిపాటిపల్లి టీం దాత. పల్నాటి బాలకోటి రెడ్డి 15 వేల రూపాయలు, అలాగే థర్డ్ ప్రైజ్ బి, టీమ్ దాతఎస్కే మజహర్ 10000 రూపాయలు, ఈ టోర్నమెంట్ షీల్డ్ దాతలు ఎస్.కె షానావాజ్ బేగం, మౌలానా అజాద్, అందించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జి. సంజు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, సి హెచ్ సమీ, విష్ణువర్ధన్ రెడ్డి, పాత కొట్టు రవీంద్రారెడ్డి వీరికి ప్రైజులు అందించడం జరిగినది. అలాగే క్రికెట్ కిట్టు దాత పల్నాటి గోపాల్ రెడ్డి వీరందరికీ ఫ్రెండ్స్ క్లబ్ టీం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జవ్వాజి విజయ భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నిక



తర్లుపాడు
శనివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక పట్టాభి రామస్వామి దేవాలయం వద్ద తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎంపిక జరిగింది ఈ ఎన్నికకు బొంతల సుధీర్ పేరం ప్రసాద్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు క స్సెట్టి వెంకట జగన్ బాబు వ్యవహరించారు నూతన కమిటీ అధ్యక్షులుగా జవ్వాజి విజయభాస్కరరావు వేణుగోపాలస్వామి దేవస్థానం అనువంశిక ధర్మకర్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా కసెట్టి రవికుమార్ ఎన్నిక కాబడ్డారు ఈ కార్యక్రమంలో పోలేపల్లి జనార్ధన్ రావు ఆల్ ఇండియా ఆర్యవైశ్య సంఘం ఏపీ జాయింట్ సెక్రటరీ వాసవి సత్ర నెంబర్ దో గీ పర్తి మల్లికార్జునరావు జవ్వాజి వెంకటేశ్వర్లు గాదంశెట్టి శేషగిరిరావు వాగి చర్ల మోహన్%అ% రావు తుమ్మలపెంట సురేష్ నున్న సుబ్బారావు చిన్న మన గొండ సుబ్రహ్మణ్యం అన్నా రమణయ్య గును పోటి వెంకన్న తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# అపరిశుభ్రత ఆరోగ్యానికి హానికరం -సర్పంచ్ స్టాలిన్.



రాజమండ్రి రూరల్ పారిశుధ్యం లోపించడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని అందుచేత ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని కడియం మండలం జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ స్టాలిన్ స్వయంగా చెత్తను సేకరించి ట్రాక్టర్ను నడుపుకుంటూ దళితపేట ఇందిరానగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి డెస్ట్ బిన్నుల ద్వారా తడి పొడి చెత్తను సేకరించారు. అనంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ తమ స్వగృహంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కడియపులంక సర్పంచ్ రాంజీ.



రాజమండ్రి రూరల్,
: కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన ఉండ్రజువరపు ప్రసన్న, పట్టా రాజేష్ యువకులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రాజమండ్రి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నర్సరీలో పనులు చేసుకుంటూ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులకు మెరుగైన వైద్యం చేయించుకోవడం మరింత కష్టంగా మారడంతో స్థానికులు ద్వారా ప్రమాద విషయాన్ని తెలుసుకున్న కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ యువకుల యోగక్షేమాలు తెలుసుకొని ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఇద్దరికీ 20 వేల రూపాయలను ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ రాంజీ చేసిన ఆర్థిక సహాయానికి క్షతగాత్రుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ వెంట కట్టా శివ, అంజి, జట్ల శ్రీను, బొచ్చే సందీప్ పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతకు బహుమతి ప్రకటించిన ఎం ఎల్ సి శ్రీకాంత్



గుడ్లూరు
మండల కేంద్రమైన గుడ్లూరులో సంక్రాంతి సందర్భంగా గుడ్లూరు జూనియర్ హెూమ్ టీం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం విజేత దారకానిపాడు టీంకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ 15వేల రూపాయలు బహుమతిని ప్రకటించారు. వారి తరుపున మొదటి స్థానంలో గెలుపొందిన దారకానిపాడు టీం విజేతలకు పువ్వాడి వేణు, చుండూరు శ్రీకాంత్, తొకల ధనుష్ ల చేతులు మీదుగా నగదు బహుమతి అందజేశారు.

# ఆర్డీవోకి ఘన స్వాగతం పలికిన పుల్లా పెద్ద సత్యనారాయణ.




రాజమండ్రి రూరల్, కడియం మండలం కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీని రాజమండ్రిరెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణ నాయక్ శనివారం సందర్శించారు. ఆయనకు శ్రీ సత్య దేవా నర్సరీ చైర్మన్ పుల్లా పెద్ద సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. మొక్కలను తిలకించేందుకు విచ్చేసిన కృష్ణ నాయక్ నర్సరీ అందాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. నర్సరీని స్థాపించిన కడియం నర్సరీ మ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా చంటియ్యకు నివాళులర్పించారు. దేశ విదేశీ మొక్కలతో శ్రీ సత్యదేవ నర్సరీ కనువిందు చేస్తుందని పేర్కొన్నారు. ఆయన వెంట కడియం తాసిల్దార్ పోసిబాబు, మెర్ల కృష్ణ , సత్యదేవా నర్సరీ సిబ్బంది ఉన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ మనందరి బాధ్యత

**- ఎంపీడీవో వెంకటేశ్వరరావు**








గుడ్లూరు, స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం మనందరిదని ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన గుడ్లూరులో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిసరాల పరిశుభ్రత, మనం నివసించే, తిరిగే ప్రాంతాలలో శానిటేషన్ కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు ఆదాయ వనరుగా అభివృద్ధి కోసం అడుగులు వేయాలని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు సామూహిక క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, చెదరం వంటివి తొలగింపు, పరిసరాల శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు, మూసుకుపోయిన కాలువలను డ్రైయిన్‌లలో పూడిక తీత పనులు చేపట్టడం ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తొలుత ఎంపీడీవో కార్యాలయం ,ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లు తొలగించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రతను పాటిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న ఫ్లెక్సీలు తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతోపాటు ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుతో పాటు తహసీల్దార్ స్వర్ణ ,సిఐ మంగారావు, ఏపీ ఓ అబ్దుల్, ఏపిఎం చిన్నబాబు, ఎంఈఓ గోవర్ధన్, ఏఓ రవికుమార్, పలువురు వివో ఏలు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా నాయకురాళ్ళు జొన్నలగడ్డ రమణమ్మ,గుండ్లపల్లి రత్తమ్మ, జనసేన నాయకులు అన్నంగి చలపతి, సర్పంచ్ పాలకుర్తి శంకర్, టిడిపి నాయకులు పాలకీర్తి బ్రహ్మయ్య, చెన్నారెడ్డి మహేష్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ మన్యం కొండ దేవస్థాన ఆలయ కమిటీ ఎన్నిక

## -భగవంతుని సేవలోమానవుడు శ్రేయోభిలాషి --ఆలయ చైర్మన్ గా అలాహరి మధుసూదనా చారి

## -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్నగర్ జిల్లా జనవరి 19 భగవంతుని సేవలో తరించాలి అని నూతనంగా ఎంపికైన మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులతో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పాలకమండలి నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవ లభించడం ఇది పూర్వ జన్మ సుకృతం అని, భగవంతునికి చేరువగా చేరి సేవ చేసుకొనే అవకాశం చాలా అరుదుగా మాత్రమే లభిస్తుందన్నారు. మన్యం కొండ దేవస్థానాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ దేవాలయ విశిష్టత తెలుసునని, అందుకే దేవాలయ అభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం గుర్తు చేశారు. భక్తులకు అధునాతన సౌకర్యాలు ఏమి కావాలో వాటిని గుర్తించి అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మన్యం కొండ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, కాబట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్యం కొండ దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక నిర్వహించారు, వేదపండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,



మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మరియు మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు 178వ ఆరాధన మహోత్సవం.

## -ఆలయ కమిటీ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు.

నంద్యాల

స్థానిక నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు స్వస్తికి క్రోధి నామ సం?ర శనివారం 18వ తేదిన సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 258 వ జయంతి మరియు 178 వ ఆరాధన కార్యక్రమములు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 178వ ఆరాధన కార్యక్రమం పురస్కరించుకొని శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగ రాజస్వామి దేవస్థానం నందు ఉదయం నుంచి శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు, విశేష అలంకరణ కార్యక్రమములు నిర్వహించారు. ప్రముఖ సంగీత విద్వాంసుల జి.కళ్యాణి, వి.హిమబిందు, పి.చంద్రశేఖర్, రమణయ్య వారిచే పంచరత్న కీర్తనలు, కచేరీ, గీతా పారాయణం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే క్రాంతి నగరం రామకృష్ణ మరియు వెంకటేశ్వర్లు నాదస్వర బృందం వారు శ్రీ త్యాగరాజ స్వామి సంకీర్తనలతో భక్తులను అలరించారు. సంగీత విద్వాంసులకు, వాయిద్య కారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంకాలం శ్రీ త్యాగరాజ స్వామి వారిని ఆలయ పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం.శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య



(ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

# విశాఖ ఉక్కుకి మళ్లీ ప్రత్యేక ప్యాకేజీతో జీవం వచ్చింది

## -సీఎం చంద్రబాబు వల్ల ఇది సాధ్యపడింది-డా.కంచర్ల

విశాఖపట్నం:-

విశాఖ ఉక్కుని నష్టాల నుంచి కాపాడేందుకు కేంద్రప్రభుత్వం రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా మళ్లీ విశాఖ ఉక్కుకి జీవం వచ్చిందని ప్రముఖ సినీ నిర్మాత, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, టిడిపి నాయకులు డా.కంచర్ల అచ్యుతరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన విశాఖలో మీడియాకి ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నేతృత్వంలో కేంద్రానికి విశాఖ స్టీల్ పరిస్థితి వివరించడం ద్వారా మాత్రమే ఇది సాధ్య పడిందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్ నష్టాల భారి నుంచి బయట పడటంతోపాటు, ప్లాంట్ అభివృద్ధికి కూడా దోహద పడే అవకాశాలున్నాయన్నారు. విశాఖ స్టీలు ప్లాంట్ కారణంగా ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఎన్నో వేల మంది జీవనోపాది పొందుతున్నారన్నారు. అలాంటి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఇంత కాలం ఆందోళనలు జరిగినప్పటికీ కేంద్రం ఉక్కు విషయంలో చంద్రబాబు వినతి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించం ద్వారా మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయన్నారు. ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్నవారికి పెండింగ్ జీతాలు ఇవ్వడంతోపాటు, ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కారం అయ్యే అకాశాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రైవేటు పరం అయిపోతుందని అంతా భావించిన తరుణంలో కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా విశాఖ ఉక్కుకి ఏం ఢోకా లేదనే సంకేతం ఇచ్చినట్టు అయ్యిందని డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో విశాఖ ఉక్కు ఇక డోకా లేకుండా పనిచేయడంతోపాటు.. మళ్లీ పూర్వ వైభవం



రానుందని డా.కంచర్ల అచ్యుతరావు ఆశాభావం వ్యక్తం చేశారు

# సంక్షేమ సంస్కర్త ఎన్టీఆర్

## ......ఘనంగా నివాళులర్పించిన భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం:-

పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన సంస్కర్త అన్న ఎన్టీఆర్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం రామకృష్ణ బీచ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే 100 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని చెప్పారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలకు ప్రసరింపజేసిన ఎన్టీఆర్ కారణజన్ముడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు కోటి పార్టీ సభ్యత్వాలతో ప్రభంజనం సృష్టించారని చెప్పారు. పార్టీకి వెన్నెముకగా నిలిచిన కార్యకర్తల కోసం ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవంగా, ఆపదలో ఆదుకున్న అన్నలా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల పునరుజ్జీవ ప్యాకేజీకి చంద్రబాబు కృషే ప్రధాన కారణమన్నారు. ఎంపీ ఎం.శ్రీభరత్, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం. ప్రణవ గోపాల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు




# నంద్యాల సబ్ డివిజన్ ఎస్డిపివోగా బాధ్యతలు చేపట్టిన జావలి ఐపిఎస్.




నంద్యాల ప్రతినిధి.

2022 బ్యాచ్ చెందిన చెందిన జావలి ఐపీఎస్ నేడు నంద్యాల సబ్ డివిజన్ ఎస్డిపివో గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జావలి ఐపీఎస్ మాట్లాడుతూ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణకు కృషి చేస్తానని ఒక మహిళ అధికారిగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని, ప్రజలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు నేరుగా నన్ను సంప్రదించవచ్చునని సబ్ డివిజన్ పరిధిలో ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్న ఎడల సమాచారం అందించాలని మీడియా ప్రతినిధులకు మరియు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 25వ తేదీ దివ్యాంగుల క్రీడా పోటీలు.

## -ఎన్జీవోస్ కాలనీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో.




నంద్యాల ప్రతినిధి.

ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో ఈనెల 25 వ తేదీ, శనివారం స్థానిక ఎన్జీవోస్ కాలనీలో ఉన్న శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో నంద్యాల ప్రాంత దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. శనివారం స్థానిక దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, ఎం.పీ.వి.రమణయ్య వివరాలు తెలియజేశారు. ఈ పోటీలలో ఎంపికైన వారు ఈనెల 30వ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో పాల్గొంటారు. ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడా పోటీలలో 100,200,400, 1500 మీటర్ల పరుగు పందాలు, హై జంప్, లాంగ్ జంప్, జావలిన్, షాట్ పుట్, త్రో బాల్, డిస్కస్ త్రో అంశాలలో పోటీలు నిర్వహిస్తారు. శారీరక, మానసిక, కంటి చూపు దివ్యాంగులు, మరుగుజ్జు దివ్యాంగులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. వివిధ వైకల్య క్యాటగిరిలలో ఈ పోటీలు ఉంటాయి. నంద్యాల జిల్లాలో ఉన్న ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం. ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. ఎంపికైన వారిని పారా స్పోర్ట్స్ సంఘం తరఫున పంపించడం జరుగుతుంది. పాత్రికేయ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, సంయుక్త కార్యదర్శి మధు కుమార్, కోశాధికారి ఆలా మధు, కార్యవర్గ సభ్యులు వెంకటరావు, కళ్యాణి, వీరభరతుడు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్




పటాన్చెరు

రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి కౌకుంట్లకు రాక



దేవరకద్ర

19వ న కౌకుంట్ల మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి (అడ్వకేట్) గారి మాతృమూర్తి సోమిరెడ్డి శ్యామలమ్మ పరమపదించగా రేపు వారి దశదినకర్మ పురస్కరించుకొని వేంకటగిరి గ్రామానికి గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు రేపు మధ్యాహ్నం 1:00 గంటలకు విచ్చేయుచున్నందున కౌకుంట్ల మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు, యువకులు, మహిళలు, రైతు సంఘం నాయకులు వెంకటగిరి గ్రామానికి బిఆర్ నాయకులు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాధనే ప్రభుత్వ లక్ష్యం.

**-నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి .**

విశాఖపట్నం:–

స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర సాధనే ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, కార్పొరేటర్లు లావణ్య, లక్ష్మి లతో కలిసి జీవీఎంసీ 3వ జోన్ పరిధిలోని శివాజీ పార్కులో మొక్కలను నాటి ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం యొక్క ప్రతిజ్ఞ చేసిన అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతి నెల 3వ శనివారం విశాఖ నగరం లో అన్ని వార్డులలో స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీవీఎంసీ పరిధిలో అన్ని పార్కులలో జనవరి 3వ శనివారం నాడు ఈ కార్యక్రమం నిర్వహించడంతోపాటు, పార్కులను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్న నాడు మనిషి ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ముఖ్యంగా వ్యర్థాలు సేకరణ, కాలుష్య నియంత్రణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకం, నీరు ఆదా, కాలువలు , గెడ్డలు శుభ్రత మొదలైనవి ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన నాడు స్వర్ణాంధ్ర సాధన తోపాటు స్వచ్ఛ విశాఖ సాధించగలమని తెలిపారు. ఢిల్లీ లాంటి నగరాలు కాలుష్యం వలన అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు మనకి తెలుసని, కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ ఇప్పటికే వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తుందని తెలిపారు. దీనిని అన్ని కార్యాలయాలు, సంస్థలు పాటించాలని సూచించారు. స్వచ్ఛతలో 4వ ర్యాంకు ఉన్న విశాఖను మొదటి ర్యాంకు సాధించేందుకు జీవీఎంసీ తోపాటు ప్రజలు, పలు సంస్థలు కృషి చేయాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనతో స్వచ్ఛమైన ఆంధ్ర సాధనకు కృషి చేస్తున్నారని, 2047 సంవత్సరం నాటికి రాష్ట్ర అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చూడాలనే తపనతో పని చేస్తున్నారని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వంతో కలిసి ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలు సంస్థలు పనిచేయాలని సూచించారు. నగరానికి పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా నగర పరిస్థితులు అనుకూలంగా ఉండాలని, గాలి, నీరు, వాతావరణం, పరిసరాల పరిశుభ్రత, నివాసయోగ్యత మొదలైనవి కలిగిఉండాలని తెలిపారు. దేశం లో స్వచ్ఛతలో 4వ ర్యాంకులో ఉన్న విశాఖ నగరం ప్రజల సహకారంతో మొదటి ర్యాంకు సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతీ నెలలో 3వ శనివారం నాడు స్వచ్ఛత కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ ఆలోచన మేరకు నగర పరిధిలో ప్రతీ నెల పరిశుభ్రమైన వార్డును ఎంపిక చేసి ఆ వార్డు అభివృద్ధి పనుల కొరకు ఐదు లక్షలు మంజూరు చేస్తారని, అలాగే అదే వార్డులో నిబద్ధతతో పనిచేసిన నలుగురు శానిటరీ కార్యదర్శులకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున నగదు బహుమతులను జివిఎంసి అందిస్తుందని తెలిపారు. ఈ రకమైన పోటీ తత్వం ఉంటే నగరం పరిశుభ్రతతో అభివృద్ధి చెందుతుందని, తద్వారా నగరానికి పెట్టుబడులు, పరిశ్రమలు, విదేశీ పర్యాటకులు వస్తారని అలాగే మన విశాఖ నగరం ప్రపంచ స్థాయి గుర్తింపును పొందుతుందని తెలిపారు..తదుపరి జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న నాయకులని గతంలో జన్మభూమి, శ్రమదానం లాంటి కార్యక్రమాలు చేపట్టి నగరాలను, గ్రామాలను పరిశుభ్రపరచిన విధానం మనకు తెలుసని తెలిపారు. అదే




విధంగా ఈ ఏడాది జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతి 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించారన్నారు. ప్రజల సహకారం లేనిదే ఏది సాధించలేమని అందుకు ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, ఆర్పీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు సహకారంతోనే సాధ్యమని తెలిపారు. పారిశుధ్య కార్మికులు రోడ్లు, కాలువలు శుభ్రం చేయగలరని, మీ ఇంటిని శుభ్రం చేయలేరని అందుకు ప్రజలు తమ ఇండ్లను శుభ్ర పరిచినట్లే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇండోర్ లాంటి నగరాలు మొదటి ర్యాంకు సాధిస్తున్నాయంటే అక్కడ ప్రజల్లో పరిశుభ్రతపై మంచి అవగాహన ఉందని అక్కడ టీ అమ్మే వాడి దగ్గర నుండి ఆటో డ్రైవర్ వరకు వారి చెంత చెత్తబుట్ట పక్కనే ఉంటుందని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రత కొరకు మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలు, శానిటరీ కార్యదర్శిలు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలో జివిఎంసి జనవరి 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను మాత్రమే నిషేధించిందని పూర్తిగా ప్లాస్టిక్ వస్తువులను నిషేధించలేదని ప్రజలు గమనించాలన్నారు. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించామని అందుకు వినియోగానికి తగిన విధంగా ప్రత్యామ్నాయమైన వస్తువులు నగరం లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ప్రజల అవగాహన కొరకు ప్లాస్టిక్ పొరవున్నపేపర్ కప్ లలో తేనీయాలకు బదులుగా రాగి పిండితో తయారుచేసిన క్రంచి బిస్కెట్ కప్పులో "కాఫీ" "టి" లను ఈ కార్యక్రమానికి హాజరైన వారికి అందించడం జరిగిందని అదనపు కమీషనరు ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు..ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు, డి.డి.హెచ్ ఎమ్.దామోదర రావు, పిడి – యుసిడి పి.ఎమ్.సత్యవేణి, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఇతర జీవీఎంసీ అధికారులు, ఎస్ హెచ్ జి మహిళలు, తిరుమల నగర్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జెడీ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హామీలన్నీ అబద్ధాలే

**-జగనన్న నేతృత్వంలో దక్షిణాన్ని అభివృద్ధి చేశాం..-ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్న ప్రజలు**

విశాఖపట్నం:–

ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేక డెక్ అవుట్ అయిందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. వివాహ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన ఆశీలమెట్ట వైసిపి కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్, ఉషారాణి దంపతులు అల్లిపురం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి స్వహస్తాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక వైసీపీ నేతలు, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ కమిటీ మాజీ చైర్మన్ లు, కళాశాలల సిబ్బంది సారథ్యంలో వివాహ వార్షికోత్సవ కేక్ కటింగ్ చేసి, గజమాలలతో పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా దంపతులను సత్కరించారు. తనపై అభిమానం కురిపించిన శ్రేయోభిలాషులకు కళాశాల సిబ్బందికి వైసిపి నేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ను కారు చౌకగా అమ్ముతుంటే అడ్డుకోలేని కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి కేంద్ర నిర్ణయాన్ని తిరస్కరిస్తూ అసమ్మతి ప్రకటించారన్నారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో చారిత్రాత్మకమైన కట్టడాలు కలిగిన దక్షిణ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. అబద్దాల మాటలతో ప్రచారం చేసి, ఈ వాసుపల్లి గణేష్ కుమార్ అభివృద్ధి పేరుతో దుకాణాలు ఇల్లులు ఖాళీ చేయిస్తారని పేదలకు తప్పుడు ప్రచారం చేసి అధికారం కోసం గడ్డి తిన్న స్థానిక ఎమ్మెల్యే కూడా ఇప్పుడు ప్రజలకు కనబడటం లేదని విమర్శించారు. జగదాంబ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఎంత విశాలమైన రోడ్లు విస్తరించామని, జంక్షన్లో నిర్మించిన క్లాక్ టవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ద విశాఖగా మారిందన్నారు. అలాగే పూర్ణ మార్కెట్ నుండి నేరుగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయానికి చేరుకునే విధంగా ఘాట్ ను నిర్మించామన్నారు. 14 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణం, వైసీపీ సమక్షంలో నాడు చేపట్టిన కోట్లాది రూపాయలతో మత్స్య సంపద ఎగుమతులకు, దిగుమతులకు వీలుగా విశాఖజెట్టి ఆధునీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ప్రజలకు పదేళ్ల పాలనలో ఎప్పుడు వారితోనే ఉంటూ ప్రజా దర్బారుల ద్వారా అనేక సేవలు అందించామన్నారు. ప్రజల సమస్యలు గానీ అభివృద్ధి గానీ పట్టని స్థానిక ఎమ్మెల్యే కనిపించకపోవడంతో నేడు వైసీపీ ప్రభుత్వంలో వాసుపల్లి చేసిన సేవలు ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని అన్నారు. కాలం చాలా వేగంగా నడుస్తుందని, అలాగే మార్పులు కూడా వస్తాయన్నారు. 2027 జమిలి ఎలక్షన్లో మళ్లీ అధికారంలోకి వస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికీ ఆప్యాయంగా ఆదుకుంటున్నారంటే జగనన్న అందించిన టైం టు టైం క్యాలెండర్ ద్వారా పథకాలు పేదలకు చేరవేశారన్నారు. జగనన్న సీఎంగా ఉండి ఉంటే అమ్మ ఒడి ఈ సంక్రాంతి పండుగలో 640 కోట్లు ప్రతి సంవత్సరం రూపాయి అవినీతి లేకుండా



అందించే వారన్నారు. జగనన్నే సీఎంగా ఉండి ఉంటే ఆటో డ్రైవర్ల కార్మికుల నుండి అన్నదాతల వరకు పథకాలు చేరేవన్నారు. కానీ సూపర్ సిక్స్ పేరుతో అందలం ఎక్కిన కూటమి ఒక్క సిక్స్ కూడా కొట్టలేక చతకల పడిపోయిందని, కనీస అవగాహన లేని పవన్ కళ్యాణ్ కు తెలియకపోగా నా ఎంతో అనుభవం కలిగిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడికి హామీలు ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆనాడు తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మళ్లీ జగనన్న కోసమే ఎదురుచూస్తున్నారు అంటూ వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. వివాహ వేడుకల కార్యక్రమంలో దక్షిణ వైసిపి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కళాశాలల సిబ్బంది, మహిళా నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దంపతులిద్దరకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తీవ్ర ఉద్రిక్తతల నడుమ విజయ పాల డైరీ డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ వాయిదా..!



నంద్యాల విజయ డెయిరీ వద్ద మరోసారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఖాళీ అయిన మూడు డైరెక్టర్ పదవులకు ఇవాళ నామినే షన్లు స్వీకరిస్తున్నట్లు ముందుగా ప్రకటించారు. పాణ్యం నియోజకవర్గం నెరవాడ సొసైటి అధ్యక్షురాలు సరళమ్మ, ఆళ్ళగడ్డ నియోజకవర్గం గంగవరం అధ్యక్షులు ఉడత రమణ, బనగానపల్లె నియోజకవర్గం గిద్దలూరు సొసైటి అధ్యక్షులు కామిరెడ్డి చెన్నారెడ్డి, ముగ్గురు డైరెక్టర్ల స్థానాలకు పదవి కాలం ముగియడంతో, ఆయా డైరెక్టర్ల స్థానంలో కొత్తవారిని ఎన్నుకునే నేపథ్యంలో 17న నామినేషన్ల ప్రక్రియ, 18న నామినేషన్ల ఉపసంహరణ, 27న పోలింగ్ అదే రోజు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. శుక్రవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి, అధికార ప్రతిపక్ష పార్టీలు విజయ డైరీని చేజిక్కించుకోవాలనే నేపథ్యంలో విజయ పాల డైరీలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. నామినేషన్ ప్రక్రియ సరైన పద్ధతిలో జరగడం లేదంటూ నిరసన వ్యక్తం చేస్తు, గేట్లు తోసుకొని లోపలికి వెళ్లేందుకు భూమా అనుచరులు ప్రయత్నించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డైరీ వద్దకు భారీగా భూమా వర్గం చేరుకోవడంతో బందోబస్తు నేపథ్యంలో నామినేషన్ వాయిదా పడింది. తిరిగి నామినేషన్ ప్రక్రియను త్వరలో ప్రకటిస్తామని తెలిపిన ఎండి.



# నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డకు మెస్ ఏర్పాటు చేయండి.

**........జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**

విశాఖపట్నం:–

నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్థాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 43వ వార్డు పరిధిలోని నరేంద్రనగర్, ఎంఎస్ఎఫ్–5, తాటి చెట్ల పాలెం హైవే వద్ద ఉన్న అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తో కలిసి పర్యటించారు. వార్డు కార్పొరేటర్ వార్డులోని పలు సమస్యలైనా నరేంద్ర నగర్ గెడ్డకు మెస్ ఏర్పాటు, వీధిలో ఉన్న ఐరన్ బ్రిడ్జి తొలగించి ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణం, పలు వీధులలో విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు..ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నరేంద్ర నగర్ లోని ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్థాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని వీధుల్లో ఉన్న ఇనుప బ్రిడ్జి స్థానం లో మంజూరైన ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించి ప్రారంభించాలని పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ ను ఆదేశించారు. కాలనీలోని పలు చోట్ల విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ లేనందున ఇంతవరకు ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఎందుకు చేయలేదని ఎమినిటీస్ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ పోల్స్, వీధిలైట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో కేబుల్ మరియు విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా వున్న వాటిని గమనించి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కేబుల్ ఆపరేటర్ల యాజమాన్యంతో మాట్లాడి వాటిని క్రమబద్ధీకరించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, గెడ్డలు, కాలువలలో వ్యర్థాలు తొలగింపు మొదలైన చర్యలు చేపట్టడంతో పాటు నిత్యం పర్యవేక్షించాలని ఎ.ఎమ్.ఒ.హెచ్ డా.సునీల్ కుమార్ ను కమీషనరు ఆదేశించారు. అనంతరం తాటిచెట్లపాలెం వద్ద ఉన్న ఎం ఎస్ ఎఫ్ –5 ను పరిశీలించి ఏ రోజు వ్యర్థాలు ఆ రోజు నిలవలేకుండా డంపింగ్ యార్డ్ కు తరలించాలని జోనల్ కమిషనర్ బి. రామును ఆదేశించారు. అలాగే సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ వినియోగించుకుంటున్నారని ఆరా తీశారు. నిత్యం పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. జోన్ పరిధిలోని ఉన్న అన్ని అన్న క్యాంటీన్లను నిత్యం పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వహక ఇంజనీర్లు మురళీకృష్ణ, తారా ప్రసన్న, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాలలో ఉత్సాహంగా తీర్థ మహోత్సవాలు

**-ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

విశాఖపట్నం:- దేవరపల్లిమండలంలోని కాశీపురం, ముషిడిపల్లి, కలిగొట్ల, తెనుగుపూడి గ్రామాలలో శనివారం గ్రామ దేవతల తీర్థ మహోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. ఈ తీర్థ మహోత్సవాలను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో సందడి వాతావరణం కనిపించింది. ఈ మహోత్సవాలు సందర్భంగా ఆయా గ్రామాలలోని గ్రామ దేవతల ఆలయాలను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, టిడిపి మహిళా నాయకురాలు చిటిమిరెడ్డి సత్యవేణి, అనకాపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, ముషిడిపల్లి మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవింద, కలిగొట్ల టిడిపి నాయకులు దొగ్గ దేముడు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, బండారు రామారావు, తెనుగు పూడి మాజీ ఎంపిటిసి, సాగునీటి సంఘం అధ్యక్షులు పెంటకోట అప్పలనాయుడు, కాటిపాం సామాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మండల




అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండా కు చెందిన జె. ప్రీతి కి రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేలు) ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధారసింగ్ గారు, ఉత్తమ్ చంద్ గారు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్





అమీన్పూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతు భరోసా ఆహారభద్రత కార్డుల పరిశీలన

దేవరకద్ర

దేవరకద్ర మండలంలోని గద్దె గూడెం గ్రామంలో జరుగుతున్న రైతు భరోసా ఆహార భద్రత కార్డుల సర్వేను శనివారం ఎమ్మార్వో కృష్ణయ్య పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు ఆహార భద్రత కార్డులకు సంబంధించిన సర్వే పకడ్బందీగా జరుగుతున్నట్లు వివరించారు. దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి వారి ఆర్థిక పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# పలు గ్రామాల్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

విశాఖపట్నం:-

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ
వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని దేవరాపల్లి, ఎన్. గజపతినగరం గ్రామాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని ఎన్. గజపతినగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో దేవరాపల్లిలోని మెయిన్ రోడ్డు లో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఎన్. గజపతి నగరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, గ్రామ సర్పంచ్ చిరికి లక్ష్మి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పాచిల కృష్ణ, గొర్లె గోవింద, టి.ప్రసాద్, ముత్యాల దొర, ఈర్లే నాయుడు, బోను సతీష్, కుంది చిన్న , దేవరాపల్లిలో



జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి,వార్డు మెంబర్లు దీవి శంకర్రావు, కొల్లి ఈశ్వరరావు, బంధం అప్పలరాజు, అల్లు అబద్ధం, గవిరెడ్డి దేముడు.నాయుడు, చల్లా తాతయ్యలు, గుల్లిపల్లి అర్జున్, సబ్బవరపు మాలిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పాటకు డప్పురాజు దరువు ప్రాణం

**- పల్లె నుండి డిల్లీ వరకు తన డప్పు మోగాల్సిందే**




విశాఖపట్నం:- పల్లె పథం, జానపథం ఉద్యమపథం, విప్లవపథం చైతన్య పథం పాటకు డప్పు రాజు దరువు మోగాల్సిందే. ఆపాటకు డప్పురాజు దరువు ప్రాణం. గోసి గంగడి, కాళ్ళకు గజ్జలు కడితే ఏ వేదికైదైనా దద్దరిల్లాల్సిందే. విజయనగరం జిల్లా వేపాడ మండలం ఆతవ గ్రామంలో సింహచలం బుల్లమ్మ దంపతులకు జన్మించాడు.చిన్ననాటినుండి కళళపై ఆశక్తి చూపి అక్షర విజయం .సారా నిషేధం. పేరుతో ప్రభుత్వం నిర్వహించిన చైతన్యకార్యక్రమంలో పాల్గొనేవారు.దళిత ఉద్యమం ప్రేరణతో దళిత కళామండలి వ్యవస్థాపకులు సినీ గేయరచయిత మాష్టార్జీ పరిచయంతో ఉద్యమ పథం అందుకున్నాడు.విప్లవ గాయకులైన గద్దర్. వంగపండు. గోరేటి వెంకన్న.జయరాజు. అందేశ్రీ డప్పు రమేష్ ఇలా అనేక మంది పాటలకూ దరువై నిలిచాడు.తన డప్పు నాధంతో వేలాది ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు.బుర్రకథలు వేశాడు.ఉత్తరాంధ్ర జానపథం రేలారేరేలా అనే కార్యక్రమం ద్వారా వందల వేదికలు పంచుకున్నాడు.డప్పురాజే ప్రత్యేక ఆక్షరణ బహుజన సిద్ధాంత కర్త మాన్యశ్రీ కాన్షీరాం గారి వేదికలపై తన గానం వినిపించాడు.తెలుగునేలపై డప్పునే ఇంటి పేరుగా ప్రజలు పిలుచుకున్న కళాకారుడు.రెండు దశాబ్దాలుగా పాటకు దరువై సాగుతున్న కళాకారుడు. కేవలం తెలుగు ప్రాంతాలే కాకుండా డిల్లీ.ముంబాయి. కర్నాటక.తమిళనాడు. ఒరిస్సా.బిలాయి.ఇలా అనేక ప్రాంతాలలో ప్రదర్శన లు నిర్వహించాడు.సినిమా హీరోఆర్.నారాయణ మూర్తి నటించిన యూనివర్సిటీ సినిమా లో నటించాడు.ఉత్తరాంధ్రాలో జరిగుతున్న అనేక పోరాటాలలో పాల్గోన్నాడు.ప్రభుత్వాలుకు వ్యతిరేకంగా తిరుగుబాటు దరువై నిలిచాడు. ఈలాంటి గొప్ప కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.కళలను బతికించాలని కోరుకుంటున్నాం

# మన్యం కొండ దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ,

**-భగవంతుని సేవలో తరించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

దేవరకద్ర

భగవంతుని సేవలో తరించాలి అని నూతనంగా ఎంపికైన మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులతో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పాలకమండలి నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవ లభించడం ఇది పూర్వ జన్మ సుకృతం అని, భగవంతునికి చేరువగా చేరి సేవ చేసుకొనే అవకాశం చాలా అరుదుగా మాత్రమే లభిస్తుందన్నారు. మన్యం కొండ దేవస్థానాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఈ దేవాలయ విశిష్టత తెలుసునని, అందుకే దేవాలయ అభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భక్తులకు అధునాతన సౌకర్యాలు ఏమి కావాలో వాటిని గుర్తించి అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మన్యం కొండ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, కాబట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్యం కొండ దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక నిర్వహించారు, వేదపండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్



యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మరియు మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడిదలలో వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు విజయవంతం

గుమ్మడిదల మండలం

సి.జి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో క్రీడా అభిమానులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించిన సీనియర్ పిటీ అమ్మగారి విష్ణువర్ధన్ రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అలుక కృష్ణ యాదవ్, సీనియర్ క్రీడాకారుడు పడమటి వెంకటరెడ్డి, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ చారిలను సి.జి.ఆర్. ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యంలో మెరుగుదలకు దోహదం చేస్తాయి. ఈ పోటీల విజయవంతం కోసం కృషి చేసిన సి.జి.ఆర్ ట్రస్ట్ సభ్యులు, యువసేన సభ్యులు, క్రీడాకారులకు నా ప్రత్యేక అభినందనలు" అని తెలిపారు.

క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా



ఉంటామని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్ దేవేందర్ రెడ్డి, క్రీడాకారులు ఫిజిఆర్ ట్రస్ట్ సభ్యులు సిజిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు .

# పెద్దమ్మ గూడెం మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన సీజీర్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

జిన్నారం మండలం

జిన్నారం మండలం మధిర గ్రామం పెద్దమ్మ గూడెం లో ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బక మహేష్ గారి తండ్రి దుబ్బక యాదయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది స్థానికులు నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ సింహ రెడ్డి,బోజి రెడ్డి, సూర్యనారాయణ,మంద రమేష్,శ్రీనివాస్ గౌడ్,శ్రీధర్ గౌడ్, మోహన్,భీమ్ రావు, అది రామకృష్ణ,శ్రీనివాస్




యాదవ్,అనిల్,శ్రీకాంత్,ఏలేశ్, బాలేష్,మల్లేష్, అరవింద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# గుడ్లూరులో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు









(గుడ్లూరు,
విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన గుడ్లూరులో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. అటు సినిమా రంగంలోనూ ఇటు రాజకీయ రంగంలోనూ ఆయన నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. సినిమా రంగంలో అన్ని రకాల పాత్రలు పోషించి చిరస్థాయిగా నిలిచారు.రాజకీయరంగంలో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలలోనే అధికారంలోకి వచ్చి రికార్డ్ సృష్టించారన్నారు.రూ2 లకే కిలో బియ్యం,స్త్రీలకుఆస్తి హక్కు లాంటి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయంగాచాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. అంతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, జొన్నలగడ్డ రమణమ్మ,, గుండ్లపల్లి రత్తమ్మ,పువ్వాడి వేణు గోపాల్,రావూరి వేణు గోపాల్ ,దామా వెంకటేశ్వర్లు,ఉన్నం వెంకటేశ్వర్లు, పువ్వాడి శ్రీను, మేకపోతుల రాఘవయ్య, మేకల మాల్యాద్రి, చిత్తారి మల్లికార్జున, కావలి ఏసుదాసు, ఉమ్మనేని సుబ్బారావు, వీరగంధం మాల్యాద్రి, పిగిలి వెంకట నరసింహం , అత్తంటి శ్రీనివాసులు, గద్దగుంట శ్రీనివాసులు, జాజుల కొండయ్య, జాజుల శ్రీనివాసులు, కర్నాటి మల్లికార్జున రెడ్డి, కాపులూరి మాల్యాద్రి,మద్దసాని శ్రీనివాసులు, బొజ్జ వేణు , గుత్తా మాలకొండయ్య,అక్కిలి గుంట కృష్ణ ,తాటిపర్తి కృష్ణయ్య గొల్లప్రోలు హరిప్రసాద్, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు ,షేక్ బాబు, పెదబాబు, మద్దసాని శ్రీను, మేకపోతుల మాలకొండయ్య, చిట్టేల యానాదయ్య, చెన్నారెడ్డి మహేష్ ,గోచిపాతల సురేష్, గోచిపాతల నరసింహం, శేషయ్య, ప్రకాశం, బంగారయ్య, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కందుకూరు పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

**.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**- పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరిది**







కందుకూరు,
కందుకూరు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజం అందిస్తున్న సేవా అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు..ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.. ప్రతినెల మూడవ శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించింది అన్నారు.. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు.. జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు.ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం మొక్కను నాటారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కస్తూరి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం.

## - ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి.



రాజమండ్రి రూరల్, కడియం మండలం కడియపులంక (బుర్రిలంక)కు చెందిన రౌతు కస్తూరి గత ఏడాది అక్టోబర్ 15వ తేదీన మానభంగం, హత్యకు గురై రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. దీనిపై పోలీసులు చాలెంజిగా తీసుకొని కొద్ది రోజుల్లోనే ముద్దాయిలను అరెస్టు చేశారు. అయితే రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి కస్తూరి కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వగా, ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షలను కస్తూరి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాకు జమ చేయగా, మరో 25 వేలు నగదు ఎమ్మెల్యే గోరంట్ల కస్తూరి కుటుంబ సభ్యులకు అందజేశారు. మరో రూ. లక్షను అందించనున్నట్లు ప్రకటించారు. అలాగే దోసాలమ్మ కాలనీలో నివేశ స్థలాన్ని రాజమండ్రి ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి అందజేశారు. అలాగే వికలాంగురాలైన కస్తూరి కుమార్తెకు ఫిబ్రవరి నెల నుండి రూ. 6 వేలు వికలాంగ పింఛన్ అందజేయనున్నట్లు ప్రకటించారు. అలాగే నివేశ స్థలంలో ప్రభుత్వ పరంగా గృహాన్ని నిర్మించడంతోపాటు కస్తూరి కుమారుడుకు విద్య పూర్తి అయిన వెంటనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియపులంక సర్పంచ్ పాతంశెట్టి రాంజీ, రాష్ట్ర టిడిపి తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, పలువురు కూటమి నాయకులు, వీఆర్వోలు పాల్గొన్నారు.?

# రక్తదాన శిబిరం ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు, కంచర్ల శ్రీకాంత్, దివి శివరాం





కందుకూరు,
కందుకూరు నియోజకవర్గంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం ప్రారంభించారు. ఈ శిబిరంలో నియోజకవర్గ నలుమూలల నుంచి 260 మంది అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులు రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ రక్తదాన శిబిరంలో తెలుగునాడు పారామెడికల్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలు గుండె చప్పుడు అన్న నందమూరి తారక రామారావు





వలేటివారిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో.స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను వలేటివారిపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగానిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నివాళులర్పించారు...
వలేటివారిపాలెం పంచాయతీలో జరిగిన ఎన్టీఆర్ 29 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహంపార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి తారకరామారావు చిత్రపటానికి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు..
ఈ కార్యక్రమం సర్పంచ్ సాదు శ్రీలత టిడిపి పార్టీ నాయకులు వలేటి మధు కాకుమని ఆంజనేయులు సొసైటీ వలేటి నరసింహం గుత్తా తిరుపతయ్య మన్నంమాధవ వలేటి నరసింహం గుత్తా మహేశ్వరరావు కొంకా రమేష్ పరిటాల భాస్కర్ వీర మోస అంజయ్య సోమినేని నరసింహం పిల్లి రామచంద్ర రెడ్డి ప్రగడ శ్రీనివాసులు వలేటి వెంగళరావు గుత్తా అచ్యుత్ ఎలమందల మహేష్ గుత్తా వినోద్ ఎస్.కె ఖాజావలి దాసరి తిరుపతి స్వామి బత్తుల సుబ్బారావు డిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేపటి నుంచి గ్రామ సభలు

తుర్కయంజాల్, సాయి సూర్య :
తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలో రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలించడం జరుగుతుందని పుర కమిషనర్ అమరేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న రాగన్నగూడ, మునగనూరు, కోహెడ, తొర్రూరు, బ్రాహ్మణపల్లి పరిధి లోని వార్డ్ లకు సంబంధిత వార్డ్ కార్యాలయలలో 22న తుర్కయంజాల్, కమ్మగూడ, ఇంజాపూర్ ఉమరా?న్ దయర పరిధి లోని సంబంధిత వార్డ్ కార్యాలయలలో లబ్ది దారులను పరిశీలిస్తామని తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఎవరైనా రేషన్ కార్డుకు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులను చేసుకోదలచినవారు, వారి యొక్క కుటుంబ సభ్యుల యొక్క ఆధర్ కార్డ్, కుల, పూర్తి చిరునామా తో వార్డు సభల నందు దరఖాస్తులను సమర్పించగలరని తెలిపారు.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com